**SL. No. : S**

# B

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 50 ]

Total No. of Questions : 50 ]

## CCE RR
**Revised & Unrevised**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8

[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

**Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

**(ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Repeater)**

ದಿನಾಂಕ : 25. 06. 2019 ] [ Date : 25. 06. 2019

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-30 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-30 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 50 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**

ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

**Tear here**

## భాగం - ఎ

### (గద్యము, పద్యము)

**కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** 11 × 1 = 11

1. మితవ్యయాన్ని ఎలాంటి వ్యక్తి సాధింపగలడు ?
2. స్వయం ఉపాధిలోని మూడుదశలేవి ?
3. రైతును మేలు కొలిపే గడియారం ఏమిటి ?
4. ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది ?
5. సామెతలలో ఎన్ని వాక్యాలుంటాయి ?
6. రామాయణంలో 'ఆనెగొంది'ని ఏమని పిల్చేవారు ?
7. దానవులందరు ఎలా నిద్రించారు ?
8. 'కన్నీరొలుకంగ నామె కనలి వచించెన్.' ఆమె ఎవరు ?
9. ఇంద్రుడు ఎవరితో మొరపెట్టుకొన్నాడు ?
10. శకుంతల పెంపుడు తండ్రి ఎవరు ?
11. కణ్వుడు ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ?

**కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** 9 × 2 = 18

12. ఏ యే విషయాలలో మితవ్యయాన్ని పాటించాలి ?
13. ఉద్యోగి జీవితం ఎలా సాగిపోతుంది ?
14. రైతుకున్న వినోదాలను తెల్పండి.
15. ఏ విషయాల్లో మార్పువస్తే అభిరుచులు పెరిగే అవకాశం ఉంటుంది ?
16. 'సామెత' అనేమాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువ బడుతున్నది ?
17. వృద్ధ మాతాపితల పరిస్థితి ఎలాంటిది ?
18. 'గంగా తుంగలు' ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి ?
19. త్రిజట కలలో రాముడు మరియు సౌమిత్రి ఎలా కనిపించారు ?
20. కర్ణునికి ఏది ఇంద్రజాలమని పించింది ?

**కింది వానికి సందర్భములను వివరించండి :** 4 × 3 = 12

21. పుట్టి బుద్ధెరిగిన నాటినుండి కలలు కనింది.
22. అప్పటినుండి తిరోగమనం అన్న మాటకు చోటేలేదు.
23. ఏమిటికి నాకు నీదు వృథా మాధురి.
24. కల్గునె ? కృతార్థత యెందును కౌరవేశ్వరా!

**కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** 2 × 3 = 6

25. డా॥ అంతటి నరసింహం
26. డా॥ దాశరథి కృష్ణమాచార్యులు
27. **కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** 1 × 4 = 4

ఆపదలందు ధైర్యగుణ ...............................................

......................................................................

......................................................................

........................................ సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

*లేదా*

ఆకాశంబును భూమియున్ ..........................................

......................................................................

......................................................................

........................................... యనంతా భక్తచింతామణీ!

28. **కింది పద్యాన్ని చదివి సారాంశమును రాయండి :** 1 × 4 = 4

ఒంటి జరింపకు పొలమున
నింటికి గడు ప్రొద్దు గలుగనే తెంచుచురా
వెంటబడి పొడుచుగోవుల
జంట జనకు క్రయ్యబడకు సందడియగుచో

*లేదా*

నూతుల దరులను, లోతుగ
పాతటి కసవులను నెట్టి పచ్చిక యున్నన్
బ్రాతిపడి మేయబోకుము
మూతినిడకుముగ్ర సత్త్వములు గలనీటన్.

కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : $2 \times 4 = 8$

29. దుర్యోధనుని దుష్ట స్వభావాన్ని గురించి తెల్పండి.

*లేదా*

"అదృష్టవంతులకాపదలు సంపదలుగనే పరిణమించును" గదా! దీనిని వివరించండి.

30. కృషీవలుడు పద్య సారాంశమును వివరించండి.

*లేదా*

రైతు శ్రమించే విధాన్ని తెల్పండి.

31. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : $4 \times 1 = 4$

ఉంగుటూరి ప్రకాశంపంతులుగారు ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా వల్లూరులో జన్మించాడు 1892 లో మద్రాసులో న్యాయశాస్త్రం అభ్యసించాడు 1921 లో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు. 'స్వరాజ్యం' అనే ఆంగ్లేయ పత్రికను స్థాపించి ఆంగ్లేయుల ప్రభుత్వాన్ని పత్రికలద్వారా నిర్భయంగా విమర్శించాడు. 1928 లో సైమన్ కమీషన్ బహిష్కరణ సందర్భంలో కాల్పులకుగురై ఒకరు చనిపోయినపుడు ప్రజా సమూహంలోంచి ముందకు వచ్చి ఎక్కుపెట్టిన తుపాకీలకు ఎదురునిలిచి నన్ను కాల్చండిరా, నేను సిద్ధంగా వున్నాను. అంటూ ముందుకెళ్ళగా భటులు వెనకడుగు వేశారు. అప్పుడు ప్రకాశాన్ని ప్రజలు 'ఆంధ్రకేసరి' అని కొనియాడినారు.

*ప్రశ్నలు :*

అ) ప్రకాశం పంతులుగారు ఎక్కడ జన్మించారు ?

ఆ) ప్రకాశం పంతులుగారు ఏ పత్రికను స్థాపించారు ?

ఇ) ప్రకాశం పంతులు ఏ ఉద్యమంలో పాల్గొన్నారు ?

ఈ) ప్రకాశాన్ని ప్రజలు ఏమని కొనియాడినారు ?

## భాగం - బి

### (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)

కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 10 × 1 = 10

32. 'కృషీవలుడు' — ఈ పదానికి అర్థం

(ఎ) రాజు (బి) మంత్రి

(సి) రైతు (డి) కవి

33. 'లేఖ, జవాబు' — ఈ పదాలకు పర్యాయపదం

(ఎ) తూర్పు (బి) పడమర

(సి) ఉత్తరం (డి) దక్షిణం

34. 'దీపం' — దీనికి వికృతి పదం

(ఎ) దివ్వె (బి) దీవి

(సి) దువ్వె (డి) దీవెన

35. కష్ట నష్టాలు — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్విగు సమాసం (బి) ద్వంద్వ సమాసం

(సి) తత్పురుష సమాసం (డి) కర్మధారయ సమాసం

36. దేవ + ఆలయం = దేవాలయం — ఇది ఈ సంధియగును.

(ఎ) యణాదేశ సంధి (బి) వృద్ధి సంధి

(సి) గుణ సంధి (డి) సవర్ణదీర్ఘ సంధి

37. కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ — ఈ విభక్తికి ప్రత్యయాలు

(ఎ) తృతీయా విభక్తి (బి) షష్ఠీ విభక్తి

(సి) ద్వితీయా విభక్తి (డి) చతుర్థీ విభక్తి

38. 'శార్దూలం' వృత్తములో — ఈ గణములు వచ్చును

(ఎ) న, జ, భ, జ, జ, జ, ర (బి) భ, ర, న, భ, భ, ర, వ

(సి) స, భ, ర, న, మ, య, వ (డి) మ, స, జ, స, త, త, గ

39. భారతమునందలి భాగములను ఇలా పిలుస్తారు

(ఎ) పర్వములు (బి) కాండలు

(సి) సర్గలు (డి) స్కంధములు

40. మైసూరు నందలి మేడలు ఆకాశాన్నితాకుచున్నట్లున్నవి.

ఇది — ఈ అలంకారమగును.

(ఎ) అతిశయోక్తి అలంకారం (బి) స్వభావోక్తి అలంకారం

(సి) ఉపమ అలంకారం (డి) శబ్దాలంకారం

41. మిక్కిలి, చేయి, తొండము — వీటికి నానార్థములు ఇచ్చుపదం

(ఎ) కరం (బి) వరం

(సి) నరం (డి) తరం

**కింది వాటికి పద సంబంధాలను రాయండి :** 4 × 1 = 4

42. ఐ, ఔ లు : వృద్ధులు :: య, వ, ర లు : ......................... .

43. పేర్లను తెలుపునది : నామవాచకం :: పేర్లకు బదులుగా వాడునది : ......................... .

44. ఇ, టి, తి లు : ఔపవిభక్తికములు :: జ, ఞ, ణ, న, మ : ......................... .

45. క, చ, ట, త, ప లు : పరుషములు :: గ, జ, డ, ద, బ లు : ......................... .

46. **కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** 1 × 3 = 3

బలిమి దదీయు లప్పుడు సభాముని ముఖ్యుల రెట్ట పట్టి మా

47. **కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి :** 1 × 3 = 3

"ఇది నీరజోత్కర కాంతిన్ మృదు రత్నపుఁ కంబళమ్ము మెయిగప్పట్టున్"

## భాగం - సి

### (సామెత, లేఖ మరియు వ్యాసం)

48. **కింది సామెతలలో *ఒక* దానిని వివరించండి :** 1 × 3 = 3

భక్తి కలుగు కూడు పట్టెడెనను చాలు.

*లేదా*

పదుగురాడు మాట పాటియె ధరజెల్లు.

49. **కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి :** 1 × 5 = 5

మీ పాఠశాలలో జరుపుకొన్న స్వాతంత్ర్య దినోత్సవమును గురించి వివరిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

*లేదా*

మీ గ్రామమందు వీధి దీపాల సౌకర్యమును కల్పించమని కోరుతూ గ్రామాధికారికి లేఖ రాయండి.

50. **కింది వానిలో ఏదేని *ఒక* వ్యాసమును రాయండి :** 1 × 5 = 5

* గ్రంథాలయములు - ప్రయోజనాలు
* విద్యార్థులు - సంఘసేవ
* దూరదర్శిని